క్లుప్తంగా

పెద్దగట్టులో ప్రముఖుల పూజలు



కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న ఏపీపీ బి.హేమలత నాయుడు

చివ్వెంల : దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి ఆలయంలో జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏపీపీగా విధులు నిర్వహిస్తున్న బి.హేమలత నాయుడు గురువారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని సత్కరించారు. అదే విధంగా లింగమంతులస్వామిని ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, పాల్వాయి రజనీ, కొప్పుల వేణారెడ్డి దర్శించుకున్నారు.

చిత్రలేఖనం పోటీలు



బహుమతులు అందజేస్తున్న ఎంఎన్‌ఓ ప్రభాకర్, ఉపాధ్యాయులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం సాగర్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఇతర పోటీలలో రాణించాలని మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ హెచ్‌ఎం కుంభం ప్రభాకర్ కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జి.చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు టి.రాములు, బి.శోభ, ఆర్.మల్లిఖార్జున్‌గౌడ్, ఎస్.విజిత, ఎస్.శేఖర్, సీఆర్‌పీ వెంకట్‌రెడ్డి, సాగర్ సిమెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్‌కు భూమి పూజ



తహసీల్దార్ కార్యాలయంలో భూమిపూజ చేస్తున్న అధికారులు

తుంగతుర్తి : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి గురువారం తహసీల్దార్ దయానందం, హౌసింగ్ ఏఈ అంతటి వెంకన్న ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రవీందర్‌రెడ్డి, సిబ్బంది రాము, వెంకన్న, యల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ధ్యేయం

అర్వపల్లి : మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో పెద్దగట్టు జాతరకు రాని ఎమ్మెల్సీ కవిత ఈ జాతరకు రాజకీయం చేయడం కోసమే హాజరైందని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళలను పట్టించుకోని ఆమె.. ఇప్పుడు ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రూ. 500 గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. మంత్రి వెంకట్‌రెడ్డి పెద్దగట్టు ఆలయ అభివృద్ధికి రూ. 70 కోట్లు వెచ్చిస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు.

ఎమ్మెల్సీగా గెలిపించాలి

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌కు ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అఖిల భారత యాదవ మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న యాదవ్ అన్నారు. గురువారం అఖిల భారత యాదవ్ సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాజకీయంగా యాదవ్‌లు చైతన్యం కావాలన్నారు. సుందర్‌రాజ్‌కు అఖిల భారత యాదవ మహాసభ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న యాదవ్, గొడ్డేటి సైదులు యాదవ్, వీరబోయిన లింగస్వామియాదవ్, పచ్చిపాల వెంకన్నయాదవ్, దేశబోయిన వెంకటరమణయాదవ్, బడుగుల సైదులు యాదవ్, బండారి మల్లేష్ యాదవ్, కంచుకట్ల జానయ్య యాదవ్, బోయిన సైదులు యాదవ్, జానయ్య యాదవ్, సుంకరబోయిన వెంకన్న యాదవ్, కంచుకట్ల యాదగిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



పెద్దగట్టులో లింగమంతుల స్వామి దర్శనానికి క్యూలో వెళ్తున్న భక్తులు



ఆలయం వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



హుండీ నగదు లెక్కిస్తున్న సిబ్బంది

జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని స్థానిక స్వయంభులింగేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 26 నుంచి మార్చి 2 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగనీయొద్దని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం ఆర్డీఓ శ్రీనివాసులుతో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్‌లో దర్శనానికి వెళ్లేలా బారికేడ్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తాగునీరు, 24 గంటల వైద్య సదుపాయం, ఫైర్, పోలీస్ కంట్రోల్‌రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ రాష్ట్ర అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ జ్యోతి, సీఐ రజితారెడ్డి, ఎంపీడీఓ ఖాజాఅజ్గర్‌అలీ, ఎస్సై పరమేష్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ



క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

అర్వపల్లి : అర్వపల్లిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ చూసే ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లకు(పీడీ) గురువారం దేవాలయ ఆవరణలో కమిటీ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, బైరబోయిన మహరాజు, కనుకు శ్రీను, ధర్మకర్త అనిల్, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా గజవాహన సేవ



అర్వపల్లి పురవీధుల్లో గజవాహనంపై స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి గజవాహన సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజవాహనంపై నర్సింహస్వామి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవిలు కొలువుదీరారు. ఏనుగుపై కొలువుదీరిన స్వామిని దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు ఇంటింటికీ హారతులిచ్చి, టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఉత్సవానికి హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొర్రపిడత అవిలయ్య, ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, ధర్మకర్తలు రాగి అనిల్, దిర్శనపు కృష్ణమూర్తి, బైరబోయిన మహరాజు, సైదులు, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్



విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు పత్రం అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

సూర్యాపేటటౌన్ : దిల్‌సుఖ్‌నగర్ హైదరాబాద్‌కు చెందిన మలబార్ గోల్డ్ డైమండ్స్ చారిటబుల్ ట్రస్టు వారు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 76 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.8000 నుంచి రూ.10,000 వరకు మెరిట్ స్కాలర్షిప్‌లు మంజూరు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీనారాయణన్ శ్రీ గణేష్, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ.అహ్మద్ తదితరులు స్కాలర్‌షిప్ పత్రాలు అందజేసినట్లు ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య తెలిపారు. స్కాలర్ షిప్ మంజూరు చేయించడంలో సహకరించిన మలబార్ గోల్డ్ సంస్థ టీం సభ్యుడు యుగంధర్‌కు కళాశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు త్వరలో స్కాలర్‌షిప్ అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



భానుపురి : హైదరాబాద్ వెళ్తున్న నాయకులు



నాగారం : డి.కొత్తపల్లి నుంచి..

భానుపురి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి చలో హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారంటీల మాటున 420 హామీలను ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు కునుకుంట్ల సైదులు, నర్సింహా రావు, ఉదయగిరి, గిరి, బాబు, వీరన్న, శ్రీను, సామా నర్సిరెడ్డి, ఎం.చందర్ రావు, పి.సింహాద్రి, రాఖీ, ఉదయ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. గురువారం అర్వపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదని చెప్పారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500 చెల్లించాలని కోరారు. సమావేశం అనంతరం హైదరాబాద్‌లో జరిగి ప్రజా మహాధర్నాకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, లింగయ్య, మధుకర్, పనస వెంకన్న, ధర్మాజి, శ్రీను, రవి, బయ్యన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ సభకు గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామం నుంచి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, పీడీఎస్‌యూ, పీవైఎల్, ఏఐకేఎంఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, న్యూడెమోక్రసీ నాయకులు బయ్యం లింగయ్య, కాత కొమురయ్య, గాడిదల శీను, పల్లెర్ల సోమన్న, కొండ నాగరాజు, సైదులు, గణేష్, ఉపేందర్, మల్లేష్, లింగస్వామి, యాదయ్య, విజయ్, బాలరాజు, లింగయ్య, సంజీవ, నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన నాయకులు

నూతనకల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మహాధర్నాకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి గురువారం భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, దేసోజు మధు, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముప్పాని సుదర్శన్‌రెడ్డి, దగ్గుల మల్లయ్య, కూసు లింగయ్య, ఉప్పుల మణికుమార్, పంతం శ్రీను, బాణాల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యం మెరుగుపడేలా..

- సర్కారు బడుల్లో వినూత్న పద్ధతుల్లో బోధన
- చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియల్లో పట్టుసాధించేలా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

పెన్‌పహాడ్ : సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మండలంలో ఎంఈఓ వారంలో మూడు పాఠశాలలను సందర్శించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. స్థానిక ఎంఈఓ నకిరేకంటి రవితో పాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 40 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో మొత్తం 2731 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారంతా ఎఫ్‌ఎల్‌ఎన్(పునాది, అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం), రూం టు రీడ్, లైబ్రరీ రీడింగ్, టీఎల్‌ఎం (బోధన, అభ్యసన, ఉపకరణాలు) తదితర కార్యక్రమాలతో నైపుణ్యాలను సాధించగలుగుతున్నారు.

తనిఖీలు.. పర్యవేక్షణలు

ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల నుంచి మండల అధికారుల వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలతో ఉపాధ్యాయులు అలర్ట్ అవుతున్నారు. ప్రతి అధికారి విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, చతుర్విధ ప్రక్రియలు చేయిస్తున్నారు. తరగతి బోధనను పరిశీలిస్తున్నారు. సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అనుమానాలను నివృత్తి చేస్తున్నారు. ఉపాధ్యాయులు ముందుగానే ప్రీపేరయ్యి విద్యార్థులకు బోధిస్తున్నారు.

మరింత మెరుగుపడాలి



గతంలో కంటే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మెరుగుపడుతున్నాయి. విద్యార్థులు పదాలు, వాక్యాలు చదవగలుగుతున్నారు. చతుర్విధ ప్రక్రియలు చేయగలుగుతున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో బోధనను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

బోధన సామర్థ్యాలు మెరుగు..

టీఎల్‌ఎం (బోధన, అభ్యసన, ఉపకరణాలు) విధానం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. టీఎల్‌ఎం విధానంలో బోధనతో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగవుతున్నాయి. ఉపాధ్యాయులు వినూత్న విధానాలు, సృజనాత్మకతతో విద్యార్థులకు బోధన చేస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆయా క్రియల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. విద్యార్థులు చదవడం, రాయడంతోపాటు చతుర్విధ ప్రక్రియల్లో కూడికలు, తీసివేతలు, గుణకారాలు చేయగలుగుతున్నారు.

కొనసాగుతున్న కబడ్డీ క్రీడోత్సవాలు



కబడ్డీ ఆడుతున్న ఓగోడు-అర్వపల్లి జట్లు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు గురువారం రెండోరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా నూతనకల్, దత్తప్పగూడెం, ఓగోడు, పస్తాల, ఎర్రపహాడ్, అనాజిపురం డి. రేపాక, చిలుకుంట్ల, ఫణిగిరి, కేతేపల్లి, తుమ్మల పెన్‌పహాడ్, మోత్కూర్, ఆత్మకూర్(ఎం), వెంపటి, హుజూర్‌నగర్, తాళ్లసింగారం, వెంకేపల్లి జట్ల మధ్య పోటీలు జరిగాయి. శుక్రవారం ఈ క్రీడలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, ధర్మకర్తలు అనిల్, కృష్ణమూర్తి, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, దాసరి సోమయ్య, బైరబోయిన మహరాజు, రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, పీడీలు మల్లేష్, సైదులు, లింగాల రవి, అంబేద్కర్, దాసయ్య, యాదయ్య, లింగయ్య, యాదగిరి, నిర్వాహకులు కోటిప్రసాద్, మేడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

'పేదలకిస్తే ఉచితాలు.. పెద్దలకిస్తే రాయితీలా'



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

భానుపురి : ఉచితాలతో సోమరితనం పెరుగుతుందని అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి వ్యాఖ్యానించడం సరికాదని, పేదలకు ఇస్తే ఉచితాలు.. పెద్దలకు ఇస్తే రాయితీలా అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎరువులు, పురుగు మందుల మీద ఇచ్చే సబ్సిడీలు రైతులకు పెట్టుబడి భారం తగ్గిస్తాయన్నారు. విద్యుత్, తాగునీరు, రేషన్ సరుకుల మీద ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పేద కుటుంబాల మీద భారం తగ్గిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



బోరు మోటారును ప్రారంభిస్తున్న దాత

పెన్‌పహాడ్ : పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు పిండిగ నరసయ్య అన్నారు. గురువారం దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దొంగరి సోమయ్య జ్ఞాపకార్థం భార్య వినోదమ్మ, కుమారుడు దొంగరి శంకర్‌రావు‌ప్రభావతిలు పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రూ.30వేలు విలువ చేసే బోరు మోటార్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పందిరి రేణుక, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న, ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, విజయకుమారి, వెంకన్న, విప్లవకుమార్, దొంగరి అశోక్, జానకి రాములు, లక్ష్మయ్య, మల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిన్నె నాగిరెడ్డి, సద్దల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, ఆట వస్తువుల పంపిణీ



ఆట వస్తువులను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్ రెడ్డి మనుమడు విక్రమ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని గిరినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, కోదాడ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆట వస్తువుల పంపిణీ

నూతనకల్ : ఆట వస్తువుల ద్వారా విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాసరావు అన్నారు. గురువారం తాళ్ల సింగారం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వ నిధుల ద్వారా సమకూర్చిన ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ రకాల ఆట వస్తువుల వల్ల విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుగులోతు సోమాని, వి.సైదులు, జి. వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బోనస్ డబ్బులు చెల్లించాలి

అర్వపల్లి : కొనుగోలు కేంద్రాల ద్వారా సన్నధాన్యం అమ్ముకున్న రైతులకు నెలలు గడుస్తున్నా ఇంత వరకు బోనస్ డబ్బులు చెల్లించకపోవడం శోచనీయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం అన్నారు. అర్వపల్లిలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఆ పార్టీ మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బోనస్ డబ్బులు చెల్లించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, నాయకులు మచ్చ నర్సయ్య, శిగ వెంకన్న, కొమ్ము విజయ్, వజ్జె సైదయ్య, సంపతి వెంకన్న, అరిగె నరేందర్, ఎస్.అబ్బులు, మద్ది రాజయ్య, పగిడిమర్రి శేఖర్, వీరారెడ్డి, రాజయ్య, కృష్ణయ్య, గోపయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

తిరుమలగిరి : రానున్న వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పలువురు అధికారులు తెలిపారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు అందించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.హరిప్రసాద్, ఎంపీడీఓ లాజర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మహేష్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ అమర్, తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో గాయాలు

పెన్‌పహాడ్: కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలయ్యాయి. ఈ ఘటన పెన్‌పహాడ్ మండలం నాగులపహాడ్ గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. నాగులపహాడ్ గ్రామానికి చెందిన మీసాల ఎల్లమ్మ తన ఇంటి ముందు నిల్చొని ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు ఆమెపై దాడి చేయడంతో గాయాలపాలైంది. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ఆస్పత్రికి తీసుకెళ్లారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన బలుగుల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రూ.5000 ఆర్థికసాయం పంపాడు. ఆ నగదును బీఆర్ఎస్ నాయకులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి బాబు, శ్రీను, శంకర్, నరేష్, ఏకలవ్య, నాగరాజు, సోమయ్య, నరేష్ పాల్గొన్నారు.

పాఠశాలను నిరుపయోగంగా ఉన్న భవనంలోకి మార్చాలి

ఆత్మకూర్ (ఎస్) : శిథిలావస్థలో ఉన్న భవనంలో కొనసాగుతున్న మండల పరిధిలోని నెమ్మికల్ జెడ్పీహెచ్ఎస్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం నిర్మించి నిరుపయోగంగా ఉన్న భవనంలోకి మార్చాలని కోరుతూ మండల విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ హసీంకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడారు. నెమ్మికల్ జెడ్పీహెచ్ఎస్‌లో తరగతి గదులన్నీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందే అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల భవనంలోకి పాఠశాలను మార్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్లు నాగమ్మ, లక్ష్మమ్మ, పద్మ, లింగమ్మ, ఎంవీఎఫ్ ఇన్‌చార్జ్ లలిత, సైదమ్మ, అలివేలు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న విద్యా కమిటీ సభ్యులు